కథ

"ఏమిటండి వేదమూర్తిగారు, ఇప్పటికి అయిదు ఇళ్లు చూపెట్టారు. ఒక్కటీ సరిగా లేదు." చిరుకోపంగా అడిగాను.

"సార్, నేను ఏమి చేసేది సార్! మీకు ఒక్క ఇల్లయినా నచ్చలేదు. ఈ ఇల్లు చాలా బాగుంది. మీకు తప్పకుండా నచ్చి తీరుతుంది. ప్లీజ్ సార్, ఈ ఒక్కసారికి వచ్చి చూడండి." అభ్యర్థనగా అడిగాడతను. అతని మాటను కాదనలేక వెళ్లాను.



# మధురాతి మధురం

## విష్ణు

స్వర్గం అపార్ట్‌మెంట్స్‌లోకి తీసికెళ్లాడు. స్వర్గం అని పేరు పెట్టారుగాని.. ఎలా వుంటుందో అనుకున్నాను.

"సార్! కరెంటు లేదు. సెకండ్ ఫ్లోర్ కదా! మెట్లెక్కి వెళ్దామా!" వినయంగా అడిగాడు.

"వూఁ.. అప్పుడే మొదలయ్యాయా స్వర్గంలోని అగచాట్లు. సరే, పద!" అని మెట్లెక్కి వచ్చాం. తాళం తెరచి లోపలికెళ్లి ఆ ఇంటిని గురించి పొగడ్తలు మొదలుపెట్టాడు. "ఇది పెద్దహాలు. ఇది కిచెన్. అంతా గ్రానైట్ ఫ్లోరింగ్ సార్ ఇవి... రెండు బెడ్ రూమ్‌లు, అటాచ్డ్ బాత్..." అని చెపుతూంటే నేను అడిగాను- "ఇదంతా సరే, నాకు వెంటిలేషన్ బాగుండాలి అని చెప్పాను కదా!" అని చుట్టూ కలియజూశాను.

"ఆఁ... అఁ... నాకు తెలుసు, సార్! మీరు ఇంత లావు డాక్టరు. మీకు వెంటిలేషన్ కావాలని నాకు తెలుస్తాది సార్!" అన్నాడు.

"బాబోయ్ నేను లావు డాక్టర్ని కాదయ్యా బాబు! చూడు, నేను ఎంత స్లిమ్‌గా వున్నానో" అన్నాను.

"నన్ను క్షమించాలి సార్! నా అర్థం అది కాదు. ఇంతలావు డాక్టరంటే ఇంత గొప్ప డాక్టరు అని నా అర్థం."

"ఏమిటో నీ భాష... నీవు తెలుగు, తమిళ పదాలు కలిపి చంపేస్తున్నావ్! పైగా ఏ ఇల్లూ మంచిది చూపించవూ." అన్నాను చిరాగ్గా.



"చూడండి, సార్! ఈ హాలులో ఇంత పెద్ద కిటికీ వుంది. ఇది తెరిస్తే చల్లటిగాలి. వచ్చేస్తుంది. దీనిలో నుండి బాల్కనీలోకి రావచ్చు" అంటూ స్లయిడింగ్ డోర్‌ని పక్కకు నెట్టాడు.

అతను చెప్పినట్లుగానే చల్లటి చిరుగాలి, చల్లగా వేసింది.

"ఇక్కడ నుండి బాల్కనీలోకి పోతిమి అంటే రొంబ (చాలా) బాగుంటుంది, సార్!" అని బాల్కనీలోకి తీసికెళ్లాడు.

నాకు ఆ బాల్కనీ ముచ్చటగా అనిపించింది. ఈవినింగ్ టైమ్‌లో అలా కూర్చుని చూస్తే కాలక్షేపం. చల్లగాలికి రిలాక్స్ అయినట్లుగా వుంటుంది అనుకుంటూ అటువైపు చూశాను.

అంతే నా కళ్లల్లో పూలవానలు కురిసి మనసంతా మధురమై పోయింది. ఏదో తెలియని మధురాతి మధురంగా హృదయం పులకించి పోయింది. ఎవరో నిరుపమాన సౌందర్యవతి. అసుర సంధ్యలో ముగ్ధమోహనాంగిలా పాలమీగడలో సింధూరాన్ని రంగరించి మలచిన రత్నాల రాశిలా పరమ రమణీయంగా వున్న ఈ స్త్రీ శిరోమణి అని అనుకుంటూ ఆమెనే చూస్తున్న నా మనసు వుల్లాసంగా వూగిపోయింది.

ఎదురుగా వున్న మేడ మీదకు అల్లుకున్న సన్నజాజి పూలను వయ్యారంగా వంగి కోస్తున్న ఆమె చేయి రాధామాధవుల పూలగుచ్ఛంలా కోమలంగా ఉంది. ఆమె బంగారు వన్నె శరీరకాంతితో పోటీపడలేక ఆమె చేతికున్న గాజులు వెలవెలబోతున్నాయి. ఆమె వంగి పూలుకోస్తున్న భంగిమ మనోహరమైన రూపంలాగుంది. అంత అందమైన దివ్య రూపాన్ని చూస్తున్న నా మనసు ఆనంద డోలికలో పరవశించిపోయింది.

వేదమూర్తి గొంతు గరగరా వినిపించింది. అతను చెప్పే సోది వినే ఓపిక లేక పర్సు తీసి అతనికి ఇవ్వాల్సిన దానికన్నా రెండు వందలు కలిపి ఇచ్చాను. అతను చాలా సంతోషపడి, "వూఁ అమ్మయ్య మీకు ఈ ఇల్లు తప్పక నచ్చిపోతుందని అనుకుంటిని సార్" అన్నాడు గులకరాళ్ల డబ్బా కదిలిస్తున్నట్లు నవ్వుతూ - "సార్ మీ ముఖం రొంబ సంతోషంగా వుంది. మీకు ఈ ఇల్లు బాగా నచ్చిపోయింది కదా! సార్ నాకు భయం వేసింది ఈ ఇల్లు కూడా ఎక్కడ నచ్చకుండా పోతుందోనని."

"వూఁ నచ్చింది. సరేగాని, అదిగో ఆ ఎదురింటి మేడమీద ఆ సన్నజాజులు కోసే అమ్మాయి..." నా మాట పూర్తికానే లేదు. కిసుక్కున నవ్వి "సార్! నాకర్థం అయిపోయింది, సార్! ఈ ఇల్లు కాదు మీకు నచ్చింది..." అని కొంటెగా నావైపు చూసి మళ్లీ గులకరాళ్ల నవ్వు నవ్వాడు.

"అబ్బా కాస్త ఆ నవ్వు ఆపి, అడిగిన దానికి సమాధానం చెప్పు!" అన్నాను.

"సార్ మీకింకా పెళ్లి కాలేదు కదా! అయితే రవితేజలాగా మీరు ఆ అమ్మాయిని గాఢంగా లవ్వు చేస్తారా సార్?" అని గులకరాళ్ల నవ్వు నవ్వబోతుంటే నేను నిట్టూర్చి, "వేదమూర్తీ! నీవు మళ్లీ తిరిగ్గా నవ్వుదువు గాని సమాధానం చెప్పు!" అన్నాడు.

"ఆ డాబా మీద అమ్మాయి. రాజరాజేశ్వరమ్మగారి ఏకైక ముద్దుల మనవరాలు. ఆ అమ్మాయి పేరు చంద్ర వసంతి." అని చెప్పాడు.

ఏమిటి... చంద్ర వసంతా! ఎంత చక్కటి పేరు. ఆ రూపానికి తగినట్లే సుమచందనాలు వసంతాలై విరిసిపోతున్నాయి అనుకున్నాను.

"అమ్మాయ్. చంద్రవసంతీ!" వేదమూర్తి పిలుపుతో ఆమె కారుమేఘాల్లో నుండి మెల్లగా బయటపడుతున్న నిండు చందమామలా తలెత్తి నెమ్మదిగా ఇటు చూసింది. ఓ సంధ్యా కిరణం ఆమె ఎర్రని పెదవులమీదపడి తళుక్కున మెరిసింది.

విరిసిన పూలవంటి కనులతో విస్తుపోయి చూసింది నన్ను. అప్రయత్నంగా నా పెదవులు స్నేహపూర్వకంగా నవ్వాయి.

ఆమెలో రవ్వంత ఆందోళన.


"అమ్మాయ్, చంద్రవసంతీ! ఈ సారు రొంబ పెద్ద డాక్టరు. ఈ అపార్ట్‌మెంటులో అద్దెకు దిగారు. చానా మంచివాళ్లు. మరి మీ నానమ్మ బాగాలేకుంటే ఇక భయమే లేదు. ఈయన బాగా చూసుకుంటారు. కదా సార్!" అని మళ్లీ గులకరాళ్ల నవ్వు నవ్వబోయాడు. నేను అతని నవ్వు ఆపాలని ప్రయత్నిస్తుంటే అది గ్రహించిన ఆ లావణ్యరహిత చంద్ర వసంతి సన్నగా నవ్వింది. ఆ నవ్వు చిరుగంటల సవ్వడిలా మధురంగా వినిపించింది. ఆ తెల్లటి పలువరస విశ్వమంతా వెన్నెల కురుస్తున్నట్లు ఎంత బాగుందో. ఆ అమ్మాయి మళ్లీ మా ఇద్దర్నీ ఒకసారి చూసి చిన్నగా నవ్వేసి కోసిన పూలను తీసుకుని కలహంస నడకలా కదిలిపోయింది. ఆమె అలా నడిచివెళ్తుంటే ఆమె అందమైన అవయవాల మీద పొడవైన జడ కదులుతుంటే రెప్ప వేయాలనిపించలేదు.

వేదమూర్తి ఇంటి తాళాలు నా చేతికి ఇచ్చి వెళ్లిపోయాడు.

ఆ అందాలరాశి ఎంత అందంగా వుంది! జరిగిన జీవితంలో ఎందరో స్త్రీలు తటస్థ పడ్డారు. కాని మనసుని దోచుకున్న ఈ

### సరదాగా చేశా!

కాజోల్ చెల్లెలు తనీశ చేసిన 'ష్ ష్ ష్' చిత్రం బోల్తా పడింది. కాజోల్ చెల్లెలనే మూడు చిత్రాలు మొదలెట్టారట, తనీశతో. అందులో ఒకటి ఇరవై రోజుల షెడ్యూల్‌లోనే ముగిసిపోయింది. తనీశ తరువాయి చిత్రం 'డాంగో చార్లీ'తో మొదలవుతుందంటున్నారు. అందులో చిన్న నగరానికి చెందిన మధ్యతరగతి అమ్మాయిగా చేయాలి. 'ష్ ష్ ష్' సంగతి అడిగితే, "సరదాగా చేశాను. అందులో అసలందంగానూ కనిపించలేదుగా! దాని మీద పెద్దగా ఆశలూ పెట్టుకోలేదు" అంటున్నది. అక్క కాజోల్, చచ్చుమాటలు మాట్లాడితే భవిష్యత్తులో ఛాన్సులుండవని చెవి నులిమేసిందట. ఇంకా ఇప్పుడిప్పుడే కదా రంగంలోకి దిగింది!



**ఈశ రొట్టె విరిగి తేనెలో పడింది!**

నిన్నటి 'డ్రీమ్ గర్ల్' హేమమాలిని పార్లమెంట్ సభ్యురాలు కావటంతో, బాలీవుడ్‌లోని అందరికీ, ఆమె కుమార్తె ఈశలో ప్రతిభ కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదట. అందుకని, మణిరత్నం తన కొత్త చిత్రం 'యువా'లో, ఓ మాంఛి వెయిటున్న పాత్ర చేయమన్నాట్ట. ఇది చూసిన యశ్ చోప్రా, పార్థో ఘోష్, ఇద్దరూ తమ పేర్లు పెట్టని చిత్రాల్లో వరుసగా అభిషేక్ బచ్చన్, మిలింద్ సోమన్‌ల సరసన ఈశను తీసుకున్నారట. అలా వుండాలి మరి!

మనోహరి నా మనసుని మురిపాలతో మైమరపింపచేసింది.

ఎంత విచిత్రం! ఇన్ని రోజులుగా అమ్మ నన్ను పెళ్లి చేసుకోమని చాలా పోరు పెడుతోంది. కాని నేనే డాక్టరు వృత్తి సిన్సియర్‌గా చేస్తూ జాప్యం చేశాను. ఇక ఒక్కరోజు కూడా ఆగేది లేదు. వెంటనే అమ్మకు కబురుపెట్టి పిలిపించాలి. ఆ పద్మకాంతను ఆ సోయగాల శిరోమణిని నా సొంతం చేసుకోవాలి అని అనుకున్న నాకు నవ్వు వచ్చింది. ఇదేమిటి ఆమె ఇంతవరకూ పరిచయం కానేలేదు. ఇలా ఆలోచిస్తున్నానేమిటి! అనుకుంటూ అలాగే అలవోకగా గోడకానుకుని నిల్చుండిపోయాను.

***

ఆ అపార్ట్‌మెంటులోకి వచ్చి మూడురోజులైంది. ఆమె డాబామీద కనిపించినప్పుడల్లా ఆమె చకోర నేత్రాలు నన్ను ఓరగా చూడటం నేను గమనించాను. ఆ మదురవాణితో గమ్మత్తయిన కబుర్లు చెప్పాలని నా హృదయం ఆరాటపడేది. నాకు వచ్చిన కొంచెం కవిత్వం ఆమెను పొగిడి అడగాలనిపించేది. శరత్మేఘంలో చంద్రరేఖవా! చంద్రవదనవా? అమరకాంతవా! భూలోకం దిగివచ్చిన రతీదేవివా! నాగ, గంధర్వ, కిన్నెర యక్షజాతులలో ఏ జాతి సుందరీమణివి? అని ఆమె అందాన్ని పరిశీలించి అడగాలనిపించినా వీలుకాక చిలిపి కనులతో పూలబాణాలు విసురుతూ మానసచోరునిగా మారిపోయాను.

ఆమెకు కూడా నన్ను చూడాలని అనిపిస్తుందేమో రమణీయ కాంతులు వెదజల్లుకుంటూ డాబామీదకు వచ్చి సన్నజాజులు కోసుకుంటూ అరకన్నులతో నా ఉనికిని గమనించేది. ఆమెలో కలిగిన ఆ చిన్ని మార్పుకే నా హృదయంలో రమ్యమైన స్వప్నాలు అల్లుకునేవి.

విరహతాపాలు పడుతున్న నాకు ఒకరోజు ఆ ఇంట్లో నుండి పిలుపు వచ్చింది. చంద్రవసంతి నానమ్మకు జ్వరం రావటం, ఆమె తమ్ముడు వచ్చి నన్ను పిలుచుకు వెళ్లటం, నేను రాజరాజేశ్వరమ్మకు చికిత్స చేయడం, మాలో స్నేహం పెరగటం అంతా అదృష్టంగా అయిపోయింది. నా పద్ధతులు రాజరాజేశ్వరమ్మకు బాగా నచ్చినట్లున్నాయి. చాలా మంచి అబ్బాయి అని బిరుదు వచ్చింది. నా వివరాలన్నీ అడిగి తెలుసుకుంది. జీవితంలో ఇంకా చాలా గొప్ప డాక్టరుగా పేరు పొందాలని నన్ను మనసారా దీవించింది. ఒక పదిరోజుల్లో మా అమ్మ వస్తున్నారు అని చెప్పగా ఆమె చాలా సంతోషించింది.

"మా నానమ్మను చాలా త్వరగా ఆరోగ్యవంతురాల్ని చేశారు, చాలా థాంక్స్!" అంది కాఫీ కప్పు నా చేతికి అందిస్తూ.

"సులలితంగా వుంది మీ స్వరం." నా మాటలకు ఆమె చెంపలు కెంపులైనాయి. "నిజంగానా?!" అంటూ నవ్వింది. ఆ నవ్వు చిరుగాలుల్లో చిరుగంటలు మ్రోగినంత మధురంగా వుంది.

మా అమ్మ వచ్చింది. అమ్మ, రాజరాజేశ్వరమ్మ మంచి స్నేహితులై కొద్దిరోజులకు మా పెళ్లి విషయం చర్చించుకున్నారు.

"ఇంతకాలం పెళ్లి చేసుకోరా అని పోరుపెట్టేదాన్ని కాని వినిపించుకునేవాడు కాదు. ఈ అందాలబొమ్మ చంద్రవసంతిని చూసి ఎప్పుడెప్పుడు పెళ్లి చేసేస్తారా ఈ పెద్దవాళ్లు అని ఎదురు చూస్తున్నాడు." అంది అమ్మ నవ్వుతూ. ఇంక మరి ఆలస్యం ఎందుకు అని నిశ్చితార్థం ముగించి పెళ్లి డేటు నిర్ణయించారు. చాలా తొందరలోనే పెళ్లి ముహూర్తం నిర్ణయించడం మా ఇద్దరికీ చాలా సంతోషం కలిగింది. చంద్రవసంతికి పెళ్లికళ వచ్చింది. నునుసిగ్గులు ఆమెలో విరిసిపోతున్నాయి. పెళ్లితంతు రానే వచ్చింది. అందరి సమక్షంలో అందరి దీవెనలతో మాపెళ్లి చాలా వైభవంగా జరిగిపోయింది. ఆ పెళ్లి ముస్తాబులో ముచ్చటగా వుంది.

మత్తు ఎక్కించే మన్మథబాణంలా వున్న ఆమెను చూస్తుంటే విరహం పెరిగిపోయింది. ఆమె చూసే ఓరచూపులు సరససల్లాపాలను రేకెత్తించేవి. కాని మా విరహబాధ తెలియని పెద్దలు మంచి ముహూర్తం లేదని ఒక వారం రోజులు శోభనాన్ని వాయిదా వేశారు.

కాంక్షలు రేపే కుంకుమ పూల సంధ్యారాణిలా నా కనులముందు తిరుగుతుంటే శరీరంలో శృంగార జడివానలు కురిసిపోతుండేవి.

చంద్రవసంతి సరసమైన మాటలు ఆమె దేహంలోని మంచిగంధపు సువాసనలు చెలి పొందు కావాలని మారాం చేసేది నా మనసు.

'మధురాతి.. మధురం మన ప్రేమ మధురం. మది నిండెనోయి మనకెంతో హాయి', 'ఎంత ఎంత ఎడమయితే అంత తీపి కలయిక.'... ఆమె నవ్వుతూ కవ్వింపుగా తీసే కూనిరాగాలు ఆమెలోని నయగారాలు, సోయగాలు నన్ను నిలువునా సరసానికి దిగమని శాసించేయి. అయినా పెద్దలంటే గౌరవం వున్న మేము హద్దులు దాటేవాళ్లం కాదు. ఒకరోజు ఆమె నాకు ఒంటరిగా దొరికింది. ఆమెను నా బిగికౌగిలిలో బంధించాను. విడిపించుకోను ప్రయత్నించి మళ్లీ గువ్వలా నా గుండెల మీద వాలి ఆమె రెండు చేతులను నా ఛాతీ చుట్టూ చుట్టింది. ఈ బిగికౌగిలి చాలా బాగుంది కదూ!" అన్నాను.

"వూఁ" అందామె నన్ను హత్తుకుపోతూ. ఆమె నునుపైన మెడ ఒంపులో నా ముఖాన్ని

దాచుకున్నాను. నా వెచ్చటి ఊపిరి ఆమె మెడ ఒంపులో జొరబడి గిలిగింతలు పెట్టేసినట్లుంది. ఆమె ఎద పొంగు ఎగిసిపడి నా గుండెలను అదిమి ఢీ కొడుతోంది.

"మత్తుగా, గమ్మత్తుగా వుంది కదూ అన్నాను."

"వూఁ వుంది. చాలా గమ్మత్తుగానే వుంది గాని పెద్దవాళ్లు నిర్ణయిస్తారు ముహూర్తం" అంది.

"అది పెద్దవాళ్లు నిర్ణయించే పెద్ద శోభనం. అది భలే వుంటుంది. ఇది ఒట్టి బిగికౌగిలి. కౌగిలింత మాత్రమే. హాయిగా ఎంత హాయిగా అందీ అందని విరహావేదన! ఈ విరహం, ముద్దు చాలా గమ్మత్తుగా వుంటుంది. ఒక్క ముద్దుపెట్టుకోనా?"

"వూఁహుఁ, హద్దు దాటేస్తాం. ముద్దు మత్తు ఎక్కించి దారి తప్పిస్తుందేమో" అంది అరమోడ్పు కనులతో.

"అంత కోర్కె కలిగాక విడిపోదాం, ముద్దు ఇవ్వ"మన్నాను. "ఇవ్వాలి, అంతే!" అన్నాను. ఆమె ఇంకా గట్టిగా అదిమి పట్టుకుని అబ్బా తొలిసారి ముద్దు కార్యక్రమం మొదలయింది ఇక తీపి కోర్కెల వర్ణన వివరించ తరమా! వెంటనే శృంగార రసాన్ని తాగేయ్యాలని దేహాల్లోంచి వేడి సెగలు పుట్టుకొచ్చేశాయి. కొంచెంసేపు అలాగే వుంటే ఎక్కడికి వెళ్లిపోయి వుందుమో గాని ఆమె రెండు చేతులతో నన్ను నెట్టింది. అవును నిజమే. పెద్దలు నిర్ణయించే ముహూర్తం వుంది కదూ! తప్పుతుందా సాంప్రదాయ ఆచారాలు అనుకుంటూ ఎంతో తీపి బాధతో ఇద్దరం విడిపోయాము. కాని పెద్దలు శోభనం ముహూర్తం నిర్ణయించేలోగా ఇలాంటి తీపి బాధ రోజుకు ఒక్కసారయినా చాటుగా మాటుగా అనుభవిస్తుంటే ఆహా! ఏమి చెప్పాలి? ఆ శృంగార రసకేళి ఇంకా ఎంత ఇదిగా వుంటుందో అనుకుంటేనే ఒళ్లంతా హాయి హాయిగా తీపి తీపి కోర్కెలతో దేహాన్ని దహించివేసేది.

ఎన్నో గమ్మత్తయిన అనుభూతులు పొందిన మేము శోభనానికి ఆ రాత్రి ఎన్నో కలలు కన్నాం. చక్కగా శోభనపు గదిని అలంకరించారు. పూలపరిమళాలు గుభాళిస్తున్నాయి. అగరవత్తులు సువాసనలు మత్తుగా వున్నాయి. వెండి చెంబుతో పాలు తీసుకుని సిగ్గులు చిందుతూ లోపలకు అడుగు పెట్టింది చంద్ర వసంతి. ఆ అలంకరణలో ఆమె మెరిసిపోతోంది.

"చంద్రీ! నిన్ను ఆ బ్రహ్మ బంగారు పొడితో చేశాడా, ఇలా మెరిసి పోతున్నావు!" అన్నాను. అంతే ఆ మాటకు ఆ చెంపల్లో కెంపులు పెదవుల్లో రత్నాల రాసులు- ఆడవారిని పొగిడితే ఇన్ని కెంపులు ఇన్ని రత్నాలు దొరికిపోయాయన్నమాట అంటూ సిగ్గుదొంతర కురిపిస్తూ శృంగార రతీదేవిలా నిలుచున్న ఆమె దగ్గరకు వెళ్లాను. నా రాకను గమనించిన ఆమె పులకించిపోయిన వక్షం ఎగిసిపడింది. ఆమె పాలిండ్లు నన్ను కవ్వించాయి. నా అరచేతులతో వత్తి శృంగార సమరభూమికి "దేవిగారికి సుస్వాగతం" అని అమాంతం ఆమెను ఎత్తుకుని మంచం దగ్గరకు నడిచి వచ్చాను.


"శృంగార సమరభూమి అన్నారు మరి ఇలా ఎత్తుకు వస్తారా?" అంది కొంటెగా.

"ఈ సమరం అదేలే, ఇప్పుడు ఎత్తుకొచ్చాను. కానీ కొద్దిసేపట్లో అదే ఆ యుద్ధం అంటే..." అని ఆమె చెవిలో గుసగుసగా చెప్పాను "ఛీ" అంటూ రెండు చేతులు ముఖానికి అడ్డుపెట్టుకుంది.

"ఇక మొదలుపెడదామా రాసలీల" అన్నాను

## మునుపటి వైభవం

తెచ్చుకుంటున్నాట్ట బాడీ ఖాన్ సల్మాన్. 'తేరే నామ్, బాగ్‌బాఁ'ల తరువాత 'గర్వ్-ప్రైడ్ అండ్ ఆనర్'లో శిల్పాశెట్టి సరసన చేస్తున్నాడు. దీని దర్శకుడు 'మహాభారత్' దుర్యోధనుడు పునీత్ ఇస్సార్ (బాపు గారి 'శ్రీభాగవతం'లో కంసపాత్రధారి). ఇప్పటి వరకూ తీసిన అన్ని చిత్రాల కన్నా ఖరీదుగా వుంటుందీ చిత్రమంటున్నాడు పునీత్. సల్మాన్ చేయబోయే మరో చిత్రం 'మిట్టీ.' ఇది 1857 నేపథ్యంలో వుంటుందట.



"ఛీ" మీరు పచ్చి పచ్చిగా చెపుతారు అంది. సన్నగా నవ్వుతూ.

"పచ్చి పచ్చిగా మొదలై పండు అయిపోతుంది" అన్నాను ఆమె పైటను తొలగిస్తూ .ఆమె పైట జారింది ఎంత అందంగా వున్నాయి ఈ నీ వక్షాలు" అని చెపుతుంటే, "వూఁ, అంత తొందరేమిటి ఆ బాదంపాలు ఇవ్వమని చెప్పారు ముందు అవి తాగండి" అంది వెండి చెంబు అందుకోబోతూ.

"వూహూఁ. ఆ బాదంపాలు వద్దు నాకు ఈ పాలు తాగితేనే నాకు ఇవే కావాలి ఫస్టు" అని ఆమెను మంచం మీదకు తోశాను.

అంతే ఇద్దరం వులిక్కిపడ్డాం. సెల్‌ఫోను రింగయింది. ఇద్దరం ఒకరి మొఖాలు ఒకరం చూసుకున్నాం. "ఖర్మ! ఇది ఆఫ్ చేయకుండా పెట్టాను. అందుకే గోల చేస్తోంది ఆఫ్ చేస్తాను" అని సెల్‌ఫోను చేతిలోకి తీసుకున్నాను అంతే ఆ నెంబరు చూసి ఆలోచనగా వుండిపోయాను.

"ఏమిటీ? ఎనీ ఎమర్జన్సీ...?" అంది చంద్రవసంతి.

"వూఁ ఆసుపత్రినుండి మనకి శోభనం అని వారికి తెలియదు అందుకే చేశారు. ఆఫ్ చేయనా?" అన్నాను.

"వూహుఁ ఎంతో అర్జెంటు అయితేనే కదా ఇంత రాత్రివేళ చేస్తారు. ఏమిటో విషయం కనుక్కోండి." అంది చంద్రవసంతి.

కనుక్కున్నాను. "ఒక పేషెంటుకి వెంటనే ఆపరేషన్ చేయాలట లేకుంటే ప్రాణాపాయం అట ఇంకో సర్జను వూరెళ్లారు. ఇక నేను వెళ్లకుంటే ఆ మనిషి ప్రాణం పోతుంది" నిట్టూర్పు వదిలాను.

"మనకు ఇలాంటి రాత్రులు ఎన్నో వస్తాయి. కానీ మనిషి ప్రాణం తిరిగిరాదు. వెంటనే వెళ్లిరండి" అని సునాయాసంగా చెపుతున్న చంద్రవసంతి వైపు చూశాను. నిశ్చలంగా నిర్మలంగా వుందామె మొఖం. కోపఛాయలే లేవు. ఆమె ఇచ్చిన ప్రోత్సాహంతో నేను వెళ్లిపోయాను.

***

ఆపరేషన్ అన్నీ అయ్యేసరికి బాగా తెల్లవారింది పాపం చంద్రవసంతి ఇంకా రాలేదని కోపంగా వుందేమో అనుకున్నాను.

రెండు గంటలు గడిచాక ఆపరేషన్ జరిగిన పేషంటుకు ప్రాణాపాయం తప్పి స్పృహలోకి వచ్చాడు. పేషంటు తరఫువాళ్లు చేతులు జోడించి నమస్కరించారు. మీ మేలు జన్మలో మరిచిపోలేము అన్నారు. పెద్దలు

( గడి-నుడి 43వ పేజీ తరువాయి)

యాతవాకిళ్ళ వెంకటకీర్తన, తూములూరి సత్యనారాయణమూర్తి, పి. పద్మావతి (ఖమ్మం), సీర్ల మదనయ్య, తాండ్యాల రామ్‌చందర్ (చెన్నూరు), కె. గ్రీష్మారెడ్డి (మంచిర్యాల్), వారణాసి శ్రియ (ఆదిలాబాద్), శ్రీనివాసరావు బందా, కోవూరి వెంకటసుబ్బయ్య, జి. ఓబుల్‌రెడ్డి, డా॥ మండువశ్రీ, జి. ఓబుల్ రెడ్డి, వి. మనోరమ (ఒంగోలు), కొత్తపల్లి స్వరలయ (చీరాల), డి.వి. సుబ్బారావు (ముండ్లమూరు), జి. నరసింహమూర్తి (త్రిపురాంతకం), పి. వేణుగోపాలాచారి, పి. వీరబ్రహ్మచారి (ఎఱ్ఱగొండపాలెం), బి.వి. ఫణికుమార్, యెనిశెట్టి లక్ష్మీసామ్రాజ్యం, పి.సి. సుజాతాశాస్త్రి (గుంటూరు), గరికపాటి మునెయ్య (వెల్లటూరు), ఎమ్.వి. రామసుబ్బారావు (బాపట్ల), ఈమని శ్రీనివాసరావు, పి. సరోజ (వినుకొండ), బ్రహ్మాండం మనస్విని, గరికపాటి రవి (పొన్నూరు) పొణుకుమాటి సాంబమూర్తి, కోట నాగభూషణం, తాడేపల్లి వెంకటరత్నమ్మ, చెరుకువాడ ఇందిరాశ్రీరామ్, ఆర్. ఇంద్రావతి, తాడిమేటి సుబ్బలక్ష్మి, కరి చారుమతి (విజయవాడ), బి.ఆర్. మూర్తి, కె. రామ్‌ప్రసాద్, కె. గాయత్రీమణి (మచిలీపట్నం), టి. సుగుణ (పోరంకి), డి.ఎం.ఆర్. కృష్ణమూర్తి (గన్నవరం), పి. సుందరీదేవి (నూజివీడు), బి.వి.ఎస్. ప్రసాద్ (పుల్లలపాడు), పొన్నపల్లి సీతారత్నం (నరసాపురం), సరస్వతుల సత్యనారాయణ, వై.నాగేశ్వరరావు, టి. సర్వారాయుడు, కేమిశెట్టి భువనేశ్వరి, సి.హెచ్. అనంతలక్ష్మి (కాకినాడ), టి.ఆర్. బాలకృష్ణారావు, తాడి రంగారావు, ఎస్.బి. రామశాస్త్రి (రాజమండ్రి), అప్పన సత్య వెంతట కృష్ణారావు (ధవళేశ్వరం), గొట్టుముక్కల రామకృష్ణ (ఇంజరం), వంతం ఉమామహేశ్వరరావు (గెద్దనాపల్లి), గెడ్డం సూరయ్య, జి. వెంకయ్య (వీరవరం), చక్రవర్తుల దుర్గాప్రసాద్ (యానాం), ఎమ్మెన్ మూర్తి (తాళ్లరేవు), సాభాగ్య (బొమ్మూరు), ద్విభాష్యం కామరాజు (ఆలమూరు), ఆకొండి శారదాదేవి (అమలాపురం), ఎన్.వి.జె. ప్రసాద్, సి. కామేశ్వరి (అనకాపల్లి), గోపాలభట్ల రాజారావు (నర్సీపట్నం), వి. సదాశివం, అన్నంరాజు పూర్ణచంద్రరావు, బి.ఎస్. ఆచారి, సి.హెచ్. సత్యజ్యోతి, డి. శుభలక్ష్మి, సి.హెచ్. శివకుమారి, కె.వి. సుభద్ర (విశాఖపట్నం), గొన్నాబత్తుల నరసింహారావు (కశింకోట), తాత వెంకటరావు, జయంతి వి.ఆర్. మూర్తి, ఇజ్జపురెడ్డి జగదాంబ, వడ్లమాని సరోజిని, పాలాకి సుభాషిణి (విజయనగరం), హెచ్. వైజయంతిమాల (రెల్లివలస), పక్కి చక్రవర్తి (గరివిడి), పి.వి. రాజా, ఎమ్.ఎమ్.డి. జాకీర్ హుస్సేన్, సపారె ఈరణ్ణ (ఆదోని), డా॥ కె.జి. జయరామిరెడ్డి, జి. జయలక్ష్మి, జి. కళ్యాణి, టి. విజయవాణి (కర్నూలు), కరణం సుబ్రమణ్యంనాయుడు (నంద్యాల), తెనాలి శేషగిరిరావు (పీలేరు), డి. శామ్యూల్, వి. జయలక్ష్మి, వి.ఆర్. మాలతి (పలమనేరు), కె. భక్తాంజనేయ పిళ్లై, కె.వెంకటలక్ష్మి (పాకాల), యున్. పట్టాభిరామపిళ్లై, ఎమ్. జయలక్ష్మి (కుప్పం), శిరీష (తిరుపతి), వాస్తు రామచంద్ర, ఎ. శ్రీనివాసకుమార్, యనంబాక వెంకట అనిల్‌కుమార్, కురువాడ లక్ష్మీకాంతం, బండి సరోజానిర్మల, జి. మాదల్య (నెల్లూరు), కె. ఆదినారాయణరెడ్డి, కె. కృష్ణవేణి (కోట), సి.యన్. విజయ (కడప), జి. మంజులాప్రకాష్ (బద్వేల్), కె. రామచంద్రరావు, అప్పాజీ మంజునాథ, ఎ.టి. శ్రీనివాసన్, డి. వేణుగోపాల్, జి. మాధవీలత (అనంతపూరం), ఎమ్. తిరుపాలమ్మ, జి.ఎన్. వరలక్ష్మి (గుంతకల్), మాడుగుల శశికళా మోహన్ (గోరంట్ల), భూపతి నారాయణస్వామి, కణుగుల వెంకటరావు, వై. రవికుమార్ (శ్రీకాకుళం), పురిజాల సుధాకర్, వి. సురేష్ (నరసన్నపేట), ఆర్. శ్రీనివాస్, ఎస్.ఎస్.పిళ్లై, బి. జయలక్ష్మి (బెంగుళూరు), ఉడాల భాస్కరయ్య, కె. మంజుల, ధన్వాడ రమామణి (చెన్నై), ఎన్. సురేఖ (హోసూరు), ఎస్. సూర్యనారాయణమూర్తి (జైపూర్), కొండుపర్తి కాంతామణి (భువనేశ్వర్), కరణం సూర్యప్రభ, మంత్రవాది కృష్ణవేణి (ముంబయి), పి.వి. రత్నా సుబ్బారావు (భిలాయి), మున్నంగి కుసుమ, భావరాజు వరలక్ష్మి (న్యూఢిల్లీ).

■

దీవించారు. వారి మన్ననలు చంద్రవసంతికే చెందాలి. ఆమె మనస్ఫూర్తిగా పంపించబట్టే అంత బాగా జరిగింది అనుకున్నాను.

ఇంకా అలకపాన్పులో వుందేమో పాపం ఆ పూల మంచంలో రాత్రి ఒంటరిగా వుండిపోయింది కదూ! అనుకుంటూ లోపలకు అడుగుపెట్టిన నేను ఆశ్చర్యపోయాను.

తలారా స్నానం చేసి దేవుని గుడిలోనుండి పూజ ముగించి అప్పుడే బయటకు వచ్చింది చంద్రవసంతి. ఆమె ముఖంలో అలకలు, అలజడులు లేవు ప్రశాంతంగా చిరునవ్వుతో అడిగింది. "ఆపరేషన్ సక్సెస్ అయిందా?" అనడిగింది. నా భుజంమీద కోటు అందుకుంటూ.

"గ్రాండ్ సక్సెస్! నా చెలి, నా చంద్రవసంతి సహకారంతో గ్రాండ్ సక్సెస్!" అన్నాను చాలా ఆనందంగా. నాలోని ఆనందాన్ని చూసిన ఆమె నవ్వింది. ఆ నవ్వులో ముత్యాలు రాసులు పడిపోతున్నట్టుగా వున్నాయి.

నేను దేవుడ్ని ప్రార్థించాను- "మా వారికి మనసంతా ఆపరేషన్ మీదే నిలవాలని, ఆపరేషన్ బాగా జరిగి అంతా సక్సెస్ కావాలని" అంది చంద్రవసంతి.

"వెరీ గ్రేట్‌ఫుల్! నీలాంటి భార్యను పొందటం మంచి ప్రోత్సాహాన్ని సహకారాన్ని అందించి నన్ను విజయుడ్ని చేశావు. నేను చాలా అదృష్టవంతుడ్ని."

"మీకు ముందున్న పేరు ప్రతిష్టలకన్నా ఇంకా మంచిపేరు ప్రతిష్టలు పొందాలి. మానవసేవే మాధవసేవ. మీ వృత్తి ధర్మాన్ని మీరు చక్కగా నిర్వర్తించారు. మీ వ్యక్తిత్వానికి నేను చాలా గర్వపడుతున్నాను" అందామె.

"ఇంత మంచి భార్యను పొందిన నేను చాలా లక్కీ!" అంటూ ఆమెను నిశితంగా చూశాను. ఆమెలో అందాలరాసులే కాదు, సుగుణాలు కూడా ఎన్నో వున్నాయనుకుని తృప్తిగా నిట్టూర్చాను.

"వెళ్లి స్నానం చేసిరండి, కాఫీ కలిపి తెస్తాను!" అని వంటగది వైపు నడిచివెళ్తుంటే, 'ఈ అందాలదేవత, సుగుణాలరాశి నాకు భార్య. శృంగారంలో రతీదేవిలా నన్ను మరిపించింది. అయినా మంచి మార్గంలో నడిపించే దేవతలా నన్ను మంచి మార్గం వైపు పంపించి విజయాన్ని చేకూర్చింది' అనుకుంటూ అందమైన అవయువాలమీద తడి తడి కురులు కొన్ని అంటుకుని కొన్ని తగులుతూ ఎంతో బాగుంది. అంత అందమైన కురులు రాల్చిన నీటిబిందువులు ఆమె కట్టుకున్న చీరను తడిపి ఎత్తయిన ఆమె సన్నటి నడుముకింద వంపుల్ని స్పష్టంగా తెలియపరుస్తున్నాయి.

'మధురాతి మధురం నా ప్రేమ నా భార్య శిరోమణి' అనుకుని వెళ్లి స్నానం ముగించి వచ్చేలోగా వేడివేడి ఇడ్లీ అల్లం చెట్నీ పెట్టింది. తిని కాఫీ తాగాను. "ఒక్కసారి నిన్ను హత్తుకోవాలని వుంది" అని ఆమెను ప్రియంగా గుండెకు హత్తుకున్నాను. పూచెండులా ఆమె నా ఎదమీద వాలింది. ఆమె మెత్తటి పాలిండ్లు నా గుండెల్లో గుచ్చుకుని హాయిని నింపుతుంటే "మగువ ఎంతో మధురం" అన్నాను. ఆమె చెవిలో గుసగుసగా మత్తుగా గమ్మత్తుగా.

తియ్యని తీపి తలపులతో గువ్వలా వదిగిపోయింది నా హృదయంమీద మధురాతి మధురంగా ఒకర్ని ఒకరం హత్తుకుని వుండిపోయాం.

■